## క్లుప్తంగా

### కాసం ఫ్యాషన్ బంపర్ డ్రా

**పరకాల:** దసరా మహోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని కాసం ఫ్యాషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం లక్కీ డ్రా ద్వారా విజేతను ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పిట్ట ప్రకాశ్ బంపర్ డ్రా తీశారు. నాగారం గ్రామానికి చెందిన సునీత((కూపన్ నంబర్ సీఏ 30032291-10-24) పేరును విజేతగా ప్రకటించారు.

### సెల్ ఫోన్ అప్పగింత



**శాయంపేట:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అరికెల్ల సురేశ్‌కు పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట మూల మలుపు కేజీబీవీ గురుకుల పాఠశాల సమీపంలో స్మార్ట్ ఫోన్ దొరికింది. దీంతో ఫోన్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ వెంకటరామ్‌కు అప్పగించాడు. ఫోన్ నంబర్ ద్వారా పరకాల పోచారానికి చెందిన దార భిక్షపతి ఫోన్‌గా గుర్తించారు. బాధితుడికి సమాచారం అందించి పోలీస్‌స్టేషన్‌లో అతని ఫోన్‌ను అందించిన సురేశ్, పోలీస్‌లకు భిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్‌ను అప్పగించిన సురేశ్‌ను ఎస్సై ప్రమోద్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్ అభినందించారు.

### పరామర్శ



**ఆత్మకూరు:** మండలంలోని పెద్దాపూర్, పెంచికలపేట, హౌజుబుజుర్గు, తిరుమలగిరి గ్రామాల్లో వివిధ కారణాలతో కుటుంబ సభ్యులు మృతిచెందినవారిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, నాయకులు అంకూస్, పాపని రవీందర్, మనోహర్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలో మందు బాబుల వీరంగం



**దామెర:** మండలంలోని పులుకుర్తిలో మందు బాబుల ఆగడాలు మితిమీరుతున్నట్లు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలనే అడ్డాగా చేసుకొని కొంతమంది ఆకతాయిలు మద్యం సేవిస్తున్నారు. అంతే కాకుండా ఖాళీ సీసాలను అక్కడే వదిలి వెళ్లడంతో వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో సైతం పాఠశాల ఆవరణలో, ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మద్యం సేవించి సీసాలు, గ్లాసులు వదిలి వెళ్లినట్లు వారు చెబుతున్నారు. పోలీసులు దృష్టిసారించి మందు బాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి


ఐలయ్య(ఫైల్)

**ఐనవోలు:** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు. గ్రామస్తులు, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పంథిని గ్రామానికి చెందిన మేకల ఐలయ్య(56) గురువారం ఉదయం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై పొలం వద్దకు సైకిల్ పట్టుకుని నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో వర్ధన్నపేట వైపు వెళ్తున్న లారీ ఐలయ్యను వెనుకవైపు నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో గాయపడగా చికిత్స నిమిత్తం స్థానికులు ఐలయ్యను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మూడు రోజుల పాటు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఐలయ్య మృతదేహానికి పోస్టుమార్టం చేయించారు. మృతుడికి భార్య స్వరూప, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా.. లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలు

**శాయంపేట:** తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రమేశ్, గుర్రం రవీందర్, నిమ్మల మహేందర్, రమణారెడ్డి, గౌస్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.


కమలాపూర్ : జమ్మి ఆకు తీసుకుంటున్న గ్రామస్తులు


ఐనవోలు: పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్సైలు, సిబ్బంది


నడికూడలో దసరా ఉత్సవాలు


వేలేరు: జమ్మిపూజ నిర్వహిస్తున్న గ్రామస్తులు


కమలాపూర్ : బహుమతి అందుకుంటున్న రామాంజనేయ కోలాట బృంద సభ్యులు

# ఘనంగా విజయదశమి వేడుకలు

**ఎల్కతుర్తి:** భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల ప్రజలు శనివారం విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భూలక్ష్మి అమ్మవార్ల వద్ద దసరా వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లలో ఎస్సైలు రాజ్‌కుమార్, సాయిబాబు, దివ్య ఆయుధ పూజ నిర్వహించారు. దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన రావణాసుర వధను తిలకించారు.

**దసరా ఉత్సవాలు**

**ఐనవోలు:** మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నందనంలో బాణాసంచాతో రావణ దహనం కార్యక్రమాలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఆనగపుకాయ, మరికొన్ని గ్రామాల్లో యాటను బలి ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు పాలపిట్ట దర్శనం చేసుకుని జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి ఆకును తెంపుకుని పెద్దలకు పంచుతూ ఆశీర్వాదం తీసుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించగా ఎస్‌బీ ఎస్సై చక్రధర్, ఇంటలిజెన్స్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**నడికూడ:** మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా దసరా సంబురాలు అంబరాన్నంటాయి. పోలీసులు బందోబస్త్ చర్యలు చేపట్టారు. డప్పు చప్పుళ్లతో బోనం తీసుకొనిపోయి దుర్గామాత వద్ద పూజ చేసి, జమ్మి చెట్ట వద్ద పూజ చేసిన జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మండల కేంద్రంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీఓ చేతన్‌కుమార్ రెడ్డి దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

**వేలేరు:** వేలేరు మండల వ్యాప్తంగా దసరా వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. విజయదశమి రోజు ఉదయమే శమీపూజ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో ఆయుధపూజ, పలు దేవాలయాల్లో వాహనపూజలు నిర్వహించారు. కమ్మరిపేట లో స్వతంత్ర యూత్ ఆధ్వర్యంలో రావణసుర వధను నిర్వహించారు.

**కమలాపూర్:** కమలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విజయదశమి (దసరా) వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు ఆయుధ పూజ నిర్వహించారు. దసరా వేడుకలకు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎంపీడీఓ గుండె బాబు, ఈఓ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రగతి యువజన సంక్షేమ సంఘం స్థాపించి 25 ఏళ్ల పూర్తయిన సందర్భంగా దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రగతి యువజన సంక్షేమ సంఘం, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కమలాపూర్‌లోని గుడి బండ వద్ద శనివారం రాత్రి కోలాట పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన రామాంజనేయ కోలాట బృందం ప్రథమ, శ్రీకృష్ణ యాదవ్ కోలాట బృందం ద్వితీయ, శివరామకృష్ణ కోలాట బృందం తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుచుకున్నాయి. జక్కు కృష్ణమూర్తిగౌడ్, సురేందర్, పబ్బు సతీష్, దేవేందర్‌గౌడ్, సుందర్, జగన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


ఎల్కతుర్తి: ఎల్కతుర్తిలో రావణాసురవధ


ఆత్మకూరు: పెద్దాపూర్‌లో రావణవధ

**ఆత్మకూరు:** మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్దాపూర్‌లో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐ సంతోశ్ పాల్గొన్నారు.

**రావణవధ ఉత్సవాలు**

**శాయంపేట:** శాయంపేటలో బీసీ కాలనీ మైదానంలో కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు సాదు నాగరాజు ఆధ్వర్యంలో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్ బాణాసంచా అందించారు. ముఖ్యఅతిథిగా పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం రవిపాల్ పాల్గొన్నారు.

**పరకాల:** దసరా సందర్భంగా పరకాల పట్టణంలోని బొడ్రాయి, బురుజు వద్ద ప్రత్యేక పూజల అనంతరం మేకలను బలిచ్చారు. అనంతరం శ్రీచెన్నకేశవ స్వామి దేవస్థానం నుంచి డప్పు చప్పుల్లతో రాముల వారిని శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించి జమ్మి పూజ చేశారు. పశువుల సంత ప్రాంగణంలో రావణసుర వధ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిదిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరై రిమోట్ సిస్టం ద్వారా రావణసుర ప్రతిమకు నిప్పంటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సింహ, ఏసీపీ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా కుంకమేశ్వర స్వామి


పెద్దాపూర్‌లో ఏసీపీ కిశోర్‌కుమార్, సీఐ


రథాన్ని లాగుతున్న చైర్‌పర్సన్ అనిత, ఏసీపీ


శాయంపేటలో..


రిమోట్ ద్వారా నిప్పు అంటిస్తున్న ఎమ్మెల్యే రేవూరి


పరకాల: దహనమవుతున్న రావణ ప్రతిమ

## మత్స్యగిరీశుడి ఊరేగింపు


ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

**శాయంపేట:** దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో మత్స్యగిరి స్వామి ఉత్సవ మూర్తులను నూతనంగా తయారుచేసిన రథంపై డప్పుచప్పుళ్ల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఆలయ అర్చకులు అరుట్ల కృష్ణమాచార్యులు దళిత కాలనీలోని జమ్మిచెట్టు వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కంకణాలు, జమ్మి ఆకులను పంపిణీ చేశారు. ఎంలాటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్‌సేనా రెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, రాజారాం రెడ్డి, పాడి సమ్మిరెడ్డి, వంగాల పరమేశ్వర్, వినుకొండ శంకరాచారి, మామిడి భరత్, రాము, మధుసూదన్, రమేశ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు అభినందన


ఆత్మకూరు: కల్యాణిని అభినందిస్తున్న కుడా చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి


శాయంపేట: కుమార్‌ను సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

**ఆత్మకూరు:** డీఎస్సీలో ఎస్జీటీ ఉద్యోగాలు సాధించిన నెల్లుట్ల కల్యాణి, చెరికిరాల నితిన్‌ను కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి శనివారం అభినందించారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరు వాసులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. యువతకు చేయూతగా ఉంటానని తెలిపారు.

**సన్మానం**

**శాయంపేట:** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన అరికెళ్ల కుమార్, మామిడిపల్లి మానసలు ఇటీవల వెలుబడిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. కాగా ఆదివారం వారిని మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మామిడిపల్లి సాంబయ్య పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అరికెళ్ల కరుణ, సాగర్, సంపత్, కిషన్, చేరాలు తదితరులు పాల్గొన్నారు.


దామెర: శిరీషను అభినందిస్తున్న స్నేహితులు

**దామెర:** మండలంలోని పులుకుర్తికి చెందిన పెంచాల కుమారస్వామి కూతురు పెంచాల శిరీష డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగానికి ఎంపికయింది. దీంతో తనతోపాటు పాఠశాలలో చదివిన మిత్రులు ఆదివారం శిరీషకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

## మెడిసిన్ సీట్ సాధించిన ఐనవోలు విద్యార్థినులు

**ఐనవోలు:** మండలంలోని ఐనవోలు, పంథిని గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు కాకతీయ మెడికల్ కాలేజీలో సీటు సాధించారు. ఆల్ ఇండియా లెవల్‌లో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో ఐనవోలు గ్రామానికి చెందిన బొల్లెపల్లి ప్రదీప్-మాలతీ కూతురు అక్షయ 608 మార్కులతో రాష్ట్రంలో 813 ర్యాంకు సాధించింది. పంథిని గ్రామానికి చెందిన ఆత్మకూరి మురళీకృష్ణ-ప్రణవి కూతురు చరిష్మా 604 మార్కులతో రాష్ట్రంలో 877 ర్యాంకు సాధించింది. కాగా ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్‌లో వీరిద్దరికీ వరంగల్‌లోని కేఎంసీలో సీటు లభించింది. దీంతో వీరిని ఆయా గ్రామాల ప్రజలు, బంధువులు, స్నేహితులు అభినందించారు.


బొల్లెపల్లి అక్షయ


ఆత్మకూరి చరిష్మా

## ఆలయంలో చండీహోమం

**కాశిబుగ్గ :** నర్సంపేట్‌రోడ్ శ్రీకనక దుర్గామాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం చండీ హోమాన్ని యాగ్నికులు శ్రీధరచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సాయంత్రం జమ్మిచెట్టు దగ్గర పూజ వెంకటేశ్వరశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సురేష్‌కుమార్, సరోజన, వెంకటేశ్వరరావు, వేణు, ప్రభాకర్, శారద భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత విగ్రహ నిమజ్జనోత్సవాలు


కమలాపూర్ : శోభాయాత్రలో దుర్గామాత..


శాయంపేట: పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై


ఆత్మకూరులో దుర్గా దేవి శోభాయాత్ర

**కమలాపూర్:** కమలాపూర్, ఉప్పల్, మర్రిపల్లిగూడెం, గూడూరు, శనిగరం, దేశరాజుపల్లి, గుండేడుతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత నిమజ్జనోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రోజుకో రూపంలో దర్శనమిచ్చిన దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఊరేగించి ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

**ముగిసిన దుర్గాదేవి నవరాత్రులు**

**శాయంపేట:** మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. మండల కేంద్రంలోని మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ వేద మంత్రోచ్చరణ మధ్య పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజ, చండీ హోమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం దేవుని చెరువులో నిమజ్జనం చేశారు. కమిటీ చైర్మన్ భాసాని సూర్యప్రకాశ్, భక్తులు పాల్గొన్నారు.

**వైభవంగా దుర్గాదేవి శోభాయాత్ర**

**ఆత్మకూరు:** మండలకేంద్రంలో పోచమ్మసెంటర్‌లో దుర్గాదేవి శరన్నవరాత్రులు శ్రీవేణుగోపాలస్వామి భజనమండలి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.శనివారం ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం శోభాయాత్ర కార్యక్రమాన్ని కనులపండుగగా నిర్వహించారు.పురవీధులలో దుర్గా విగ్రహాన్ని ఊరేగించారు. కోలాటాలు, నృత్యాలు, భజనలతో కార్యక్రమం ఆద్యంతం వైభవంగా జరిగింది.

### నేటి రౌండ్‌టేబుల్ సమావేశం వాయిదా

**విద్యారణ్యపురి:** తెలంగాణవిద్యాపరిరక్షణ కమిటీ హనుమకొండ, వరంగల్ జిల్లాల కమి టీ ఆధ్వర్యంలో ఈనెల 14న హనుమకొండలో నిర్వహించబోయే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆ కమిటీ బాధ్యులు కె. శ్రీనివాస్, ఎం.రఘుపతి, ఎ.గోవిందరావు, వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. అనివార్య కారణాలతో వాయిదా వేశామని మళ్లీ ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.

### కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

**కేయూ క్యాంపస్ :** హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల వాణిజ్యశాస్త్ర కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్, యూనివర్సిటీ లా కళాశాల హాస్టల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సావుల సురేష్(53) ఆదివారం మృతి చెందాడు. కార్డియాక్ అరెస్టు లేదా గుండెపోటుతో మరణించారని భావిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

## నిజ రూపంలో భ్రమరాంభిక

- ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు
- జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు

**ఐనవోలు:** ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలోని భ్రమరాంభిక ఉపాలయంలో దసరా సందర్భంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. భ్రమరాంభిక అమ్మవారు శనివారం నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారికి నవ కలశ స్నపనం, సుగంధ పరిమళ ద్రవ్యములచే విశేష అభిషేకం, నవశక్త్యార్చన, ఆయుధపూజ (వాహనపూజ)లు, కలశోద్వాసన త్రిశూల స్నానం, సామ్రాజ్య పట్టాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. విజయ దశమిని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో సాయంత్రం జమ్మి చెట్టుకు (శమి పూజ) అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు-వసంత దంపతులు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ దారులు విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ, పాతర్లపాటి నరేశ్ శర్మ, నందనం మధు శర్మ, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


నిజ రూపంలో భ్రమరాంభిక అమ్మవారు

## రజక విద్యాభవన్‌కు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**హన్మకొండ చౌరస్తా:** హనుమకొండలోని 10, 31వ డివిజన్ల పరిధిలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రూ. 1 కోటితో నిర్మించనున్న రజక విద్యాభవన్‌కు ఆది వారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి అంకేశ్వరపు సురేందర్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఎస్.కుమార్ యాదవ్, ఆనంద్, సతీష్, ఎల్లయ్య, వీరస్వామి, మంద రాకేష్ , మున్సిపల్ ఏఈ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.